మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 39 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada




## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల మృతులు అమరవీరులని కీర్తించిన కాంగ్రెస్ నేత సుప్రియ శ్రీనేత్



ఢిల్లీ (ప్రజా మంటలు): ఛత్తీస్‌గఢ్ ప్రజల కోసం మావోయిస్టులు రక్తం చిందించారని కాంగ్రెస్ జాతీయ అధికారిక ప్రతినిధి సుప్రియ శ్రీనేత్ కీర్తించారు. చత్తీస్‌గఢ్ నేలను రక్తంతో తడిపిన మావోయిస్టులు అమరవీరులని కొనియాడారు. రెండురోజుల క్రితం కాంకేర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఆమె పై వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను ఏరివేస్తాం అని ప్రకటించిన క్రమంలో సుప్రియ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బీజేపీ నేతలు ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ.. సుప్రియ మాత్రం ధైర్యంగా ఆమె గళాన్ని వినిపించడంతో బీజేపీ నేతలు బీరిపోవడం గమనార్హం.

# ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దు

ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలి

ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (ప్రజా మంటలు): దేశ వ్యాప్తంగా తొలి దశ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అవుతున్న వేళ దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, దీనిలో ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆశించినది జరగడం లేదని ఎవరూ భయపడవద్దు అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది.పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాసర్‌గోడ్‌లో మాక్ ఓటింగ్ జరిగిందని.. అక్కడ నాలుగు

మిగతా 2లో..

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

## జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం - కేరళలో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి



వాయనాడ్,ఏప్రిల్ 18 (ప్రజా మంటలు): రాసిపెట్టుకోండి.. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయి.. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. సీఎం విజయన్ పై ఈడీ, ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోడీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార?ంఖడ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల

## నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన



నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన

హైదరాబాద్,ఏప్రిల్18 (ప్రజా మంటలు): నేడు మహబూబ్ నగర్ లో అభ్యర్థి వంశీ నామినేషన్ ర్యాలీ పాల్గొని, కార్నర్ మీటింగ్ లో మాట్లాడనున్నారు. సాయంత్రం మహబూబాబాద్ లో సభ కి సీఎం బయలుదేరనున్నారు. ఇక నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఉదయం మహబూబ్ నగర్ లో పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగ సభ లో పాల్గొంటారు. 20 న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 20 న సాయంత్రం కర్ణాటక లో ప్రచారంలో పాల్గొని, 21న భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 22న ఉదయం



## నామినేషన్లు షురూ

### - మొదటిరోజే జోరు

హైదరాబాద్,ఏప్రిల్18 (ప్రజా మంటలు): తెలంగాణలో నామినేషన్ల పక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరఫున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో

మిగతా 2లో..

## ఆన్‌లైన్‌లోనూ నామినేషన్

- బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి లెక్కలు చూపాలి
- తాజాగా రెండు ఫోటోలను ఫారమ్‌కు జతచేయాలి
- ఎన్నికల అధికారి వికాస్ రాజు కీలక సూచనలు



2లో..

## నిర్భయ్ క్షిపణి విజయవంతం



చండీపూర్,ఏప్రిల్18 (ప్రజా మంటలు): డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ గురువారం పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో నిర్మితమైన నిర్భయ్ ఇండీజినియస్ టెక్నాలజీ (క్రూయిజ్ మిస్సైల్) క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని చండీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ రేంజ్ నుంచి ఈ మిస్సైల్ ప్రయోగం జరిగింది. ఈ లాంగ్ రేంజ్ సబ్ సోనిక్ క్రూయిజ్ పరీక్ష సమయంలో మిస్సైల్‌లోని అన్ని వ్యవస్థల్ని ట్రాక్ చేసి, సక్రమంగా పనిచేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. మిస్సైల్ గమనాన్ని నిర్ధారించడానికి రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్(EOTS) మరియు టెలిమెట్రీ వంటి అనేక సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును వివిధ

మిగతా 2లో..

# దేశంలో టెస్లా కార్ల ప్లాంట్

**2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు..!**

**మోదీతో ఎలాన్ మస్క్ భేటి**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (ప్రజా మంటలు): ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటి కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదాపు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు టెస్లా బృందాలు భారత్ లోని పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నాయి. తాజాగా ఈ బృందాలు మూడు రాష్ట్రాల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు సంస్థకు నివేదించినట్లు తెలుస్తోంది. ప్లాంట్ల ఏర్పాటు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలను సూచించినట్లు సమాచారం. వీటిని ఏర్పాటు చేసే ప్రాంతాలపై కూడా వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ లో ఈవీ తయారీలో టాటా గ్రూప్ టాప్ లో ఉంది. అయితే గతేడాది దేశంలో ఈవీల అమ్మకాలు కేవలం 3 శాతం మాత్రమే. కాగా, భారత్ మాత్రం 2030 నాటికి దేశంలో వీటి అమ్మకాలను 30 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అమెరికా, చైనాలో టెస్లా కార్ల అమ్మకాలు నెమ్మదించడంతో మస్క్ చూపులు.. అభివృద్ధి భాటలో దూసుకుపోతున్న భారత్ పై పడ్డాయి. దీంతో గత కొన్నేళ్లుగా టెస్లా అమ్మకాలను భారతీయ మార్కెట్లోకి ప్రవేశ పెట్టాలని మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఇతర దేశాల్లో తయారై భారత్ లోకి దిగుమతి చేస్తే భారీగా వాటిపై సుంకాలను విధిస్తోంది. దీంతో భారత్ లోకి టెస్లా కార్లను దిగుమతి చేయకుండా.. సొంతంగా ఇక్కడే ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెస్లా ప్లాన్స్ చేస్తోంది.దీనిలో భాగంగానే మస్క్.. ప్రధాని మోదీతో భేటి కానున్నారు. వచ్చే సోమవారం వీరిద్దరూ సమావేశమై.. 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

మిగతా 2లో..

# బీఆర్ఎస్‌కు మరో షాక్


## బేతి సుభాష్‌రెడ్డి పార్టీకి రాజీనామా

### బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం



హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా మంటలు): గులాబీ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీని ముఖ్యనేతలు వీడుతున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు కారు దిగేశారు. కొందరు కాంగ్రెస్‌లోకి, మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఉన్న కొద్దీమంది నేతలు కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు వెళ్లిపోవాలని డిసైడ్ అయిపోయారు. తాజాగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపారాయన. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి రాజీనామా వెనుక కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ విషయంలో పార్టీ హైకమాండ్ ఎవరినీ సంప్రదించకుండానే లక్ష్మారెడ్డికి కేటాయించడమే దీనికి కారణంగా

## ప్రజా నాడి




# అందుబాటులోకి భూసార పరీక్ష కేంద్రాలు

- గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు ఈ పరిస్థితి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్ (ప్రజా మంటలు): వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2020- 21 సంవత్సరము వరకు వినియోగంలో ఉన్న 25 భూసార పరీక్ష కేంద్రాలను తిరిగి రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో.. నేల పోషక విలువలు గురించి తెలుసుకోవడానికి 'మట్టి నమూనా పరీక్ష ' అలా ఉపయోగపడ్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ భూసార పరీక్ష కేంద్రాలన్నీ మూతపడే స్థితికి వచ్చాయి.. వాటిని వెంటనే పునరుద్దరింప చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సివుందని ఆయన సూచించారు. నేల స్వభావం రైతుకు తెలిసినప్పుడు దానికి తగ్గ పోషకాలను, సేంద్రీయ ఎరువుల ద్వారా రసాయన ఎరువుల ద్వారా అవసరం మేరకు వాడుకొనే సౌలభ్యం రైతులకు అందుబాటులోకి తేవడం ద్వారా సాగు ఖర్చును గణనీయంగా

మిగతా 2లో..

# చెర్నివ్ సిటీపై మిస్సైల్స్ తో విరుచుకుపడుతున్న రష్యా

## 17 మంది మృతి, 60 మందికి గాయాలు



చెర్నివ్,ఏప్రిల్18 (ప్రజా మంటలు): ఉక్రెయిన్ - రష్యా యుద్ధ దాడులు కొనసాగుతున్న వేళ.. తాజాగా ఉక్రెయిన్ లోని చెర్నివ్ సిటీపై రష్యా 3 మిస్సైల్స్ తో విరుచుకు పడింది. రష్యా క్షిపణి దాడిలో కనీసం 17 మంది మరణించారు. ఎనిమిది అంతస్తుల బిల్డింగ్ పై మాస్కో క్షిపణులు ప్రయోగించడంతో.. ఈ దాడిలో ముగ్గురు చిన్నారులు సహా 60 మంది పైగా గాయపడ్డారని ఉక్రెయిన్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొంది. చెర్నిహివ్ రష్యా , బెలారస్ సరిహద్దుకు సమీపంలో రాజధాని కైవ్‌కు ఉత్తరాన 150కిమీ (90 మైళ్ళు) దూరంలో ఉంది. అందులో దాదాపు 250,000 మంది జనాభా ఉన్నారు. ఉక్రెయిన్ జరుగుతున్న యుద్ధం మూడవ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఇప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ యుద్ధంలో రష్యా మాత్రం తన సత్తాచాటుతుంది.కాని ఉక్రెయిన్ మాత్రం ఆయుధాల కొరతతో

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# దేశంలో టెస్లా కార్ల ప్లాంట్

గురించి చర్చించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్టర్ ద్వారా తెలిపారు. కాగా ఎలోన్ మస్క్ తొలిసారిగా భారత్‌లో పర్యటించనున్నారు. అతను శాట్‌కామ్, టెస్లాకు సంబంధించిన పెద్ద ప్రకటనలను ఎక్కడ చేయబోతున్నాడు? దీనికి ముందు ప్రపంచంలోని మూడవ అత్యంత సంపన్న వ్యాపారవేత్త ఎలోన్ మస్క్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ దెబ్బ విలువ రూ.24 లక్షల కోట్లకు పైమాటే. వాస్తవానికి ప్రస్తుత సంవత్సరంలో టెస్లా షేర్లు 37 శాతం క్షీణించాయి. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు చేరుకుంది. మంగళవారం టెస్లా షేర్లలో రెండున్నర శాతం కంటే ఎక్కువ క్షీణత ఉంది. టెస్లా షేర్లు ప్రస్తుతం ఏ ధరకు వచ్చాయి. 2024 సంవత్సరంలో కూడా టెస్లా షేర్ ధరలో నిరంతర క్షీణత ఉంది. దీనికి ప్రధాన కారణం ఉద్యోగాల కోత ప్రకటన. అంతేకాకుండా ఉత్పత్తి, విక్రయాల్లో కూడా క్షీణత కనిపిస్తోంది. కంపెనీ షేర్ల పతనం కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు చేరుకుంది. మంగళవారం కంపెనీ షేర్లు 153.75 డాలర్ల దిగువ స్థాయికి చేరుకున్నాయి. మార్కెట్ ముగిసిన తర్వాత కంపెనీ షేర్లు 2.7 శాతం క్షీణించి 157.11 డాలర్ల వద్ద ముగిశాయి. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు 37 శాతం క్షీణించాయి. ఇది 2024లో %బాధ్రూ% 500 ఇండెక్స్‌లో రెండవ అతిపెద్ద పతనంగా మారింది. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ లేదా పెట్టుబడిదారులు 290 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టపోయారు. అంటే 24 లక్షల కోట్ల రూపాయలు. గతేడాది ఏప్రిల్ చివరి నుంచి కంపెనీ మార్కెట్ క్యాప్ 500 బిలియన్ డాలర్ల దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి.

## ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి

ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే బీజేపీకి అదనంగా ఓట్లు వచ్చాయని తెలిపారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.ఎన్నికల ప్రక్రియలో పవిత్రత అవసరం అని.. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పారదర్శక ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది.

## నిర్భయ్ క్షిపణి విజయవంతం

ప్రాంతాల నుంచి పరిశీలించారు. క్షిపణి మార్గాన్ని వైమానిక దళానికి చెందిన Su-30-Mk-I ఫైటర్ జెట్ నుంచి కూడా పర్యవేక్షించారు. క్షిపణి అనుకున్న విధంగానే సరైన మార్గంలో ప్రయాణించింది, సముద్రం మీదుగా తక్కువ ఎత్తులో ఎగిరింది. పరీక్ష సమయంలో నిర్భయ్ క్షిపణి గంటకు 864 కి.మీ నుండి 1111 కి.మీ వేగాన్ని సాధించింది. ఈ క్షిపణికి టెర్రైన్ హగ్గింగ్ సామర్థ్యం కూడా ఉంది. దీని వల్ల ఈ క్షిపణిని శత్రుదేశాలు కనుగొనడం కష్టం అవుతుంది. ఇది రెండు దశల్లో ఇంధనాన్ని వాడుతుంది. మొదటి దశలో సాలిడ్ ఫ్యూయల్, రెండో దశలో లిక్విడ్ ఫ్యూయల్‌ని వినియోగిస్తుంది. నిర్భయ్ క్షిపణి 300 కిలోల బరువున్న సంప్రదాయ ఆయుధాను మోసుకెళ్లగలదు. దీని గరిష్ట పరిధి 1500 కి.మీ. ఇది భూమి నుంచి 50 మీటర్ల నుంచి గరిష్టంగా 4 కి.మీ ఎత్తున ప్రయణిస్తూ టార్గెట్లను ధ్వంసం చేయగలదు. ఇది తన మార్గం, దిశను మార్చుకునే వ్యవస్థను కలిగి ఉంది. ఇది కదిలే లక్ష్యాలను కూడా నాశనం చేయగలదు. సముద్రం, భూమి పై నుంచి ఈ మిస్సైల్‌ని ప్రయోగించవచ్చు. ఈ మిస్సైల్‌తో భారత సైన్యం శక్తి మరింతగా పెరుగుతుంది. ముఖ్యంగా పాకిస్తాన్, చైనా వంటి దేశాలతో సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ క్షిపణిని భారత్-చైనా సరిహద్దు ఎల్ఏసీ వద్ద మోహరించాలని భావిస్తున్నారు. నిర్భయ్ పొడవు 6 మీటర్లు కాగా.. 0.52 మీటర్ల వెడల్పు, రెక్కల మొత్తం పొడవు 2.7 మీటర్లు కలిగి ఉంది. ఇది శత్రుదేశాల రాడార్లను కూడా ఏమార్చగలదు. అతి తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ రాడార్లకు చిక్కకుండా దాడి చేయగలదు. ఇది లక్ష్యాలను గుర్తించిన తర్వాత వాటి చిత్రాలను క్యాప్చర్ చేసి కంట్రోల్ రూంకి పంపే సాంకేతికత కూడా ఉంది. ఇది స్వదేశీ ప్రొపల్షన్ సిస్టమ్ అయిన మానిక్ టర్బో ఫ్యాన్ ఇంజన్‌ని వాడారు. %ఋజవీ% విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్డీవోను అభినందించారు.

## నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

**నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన**

ఆదిలాబాద్ లో నిర్వహించే సభలో పాల్గొంటారు. 23న నాగర్ కర్నూల్ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో సీఎం రేవంత్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రెండురోజులు కేరళ పర్యటనలో భాగంగా.. వాయనాడ్ నియోజకవర్గ అభ్యర్థి రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై విమర్శలు గుప్పించారు. పినరయి విజయన్ కమ్యూనిస్టు నాయకుడు కాదని, మోడీకి మద్దతిచ్చే కమ్యూనిస్టు అని రేవంత్ రెడ్డి అన్నారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఇరవై ఏళ్లు రాహుల్ గాంధీ భారత ప్రధానిగా ఉంటారని అన్నారు. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానమంత్రిగా పనిచేశారని, వచ్చే 20 ఏళ్లు వాయనాడ్ ఎంపీలే ప్రధానమంత్రిగా ఉంటారని ఆయన వాయనాడ్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ %ఔ% కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు. మతతత్వ బీజేపీతో కలిసి విజయన్ పని చేస్తున్నాడని తెలిపారు. వాయనాడ్ లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ సీపీఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు. ఈడీ, ఆదాయపన్ను కేసులున్ననని రోజులు సీపీఎం పార్టీ కోసం విజయన్ పనిచేయరన్నారు. మణిపూర్ లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గుండాల చేతిలో చనిపోయారని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా మణిపూర్ లో పర్యటించలేదు.. కాని రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిశారన్నారు. రాసిపెట్టుకోండి%ఔ% జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. దేశంలో రెండు పరివార్ ల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ పరివార్ లో ఈడీ, ఈవీఎంలు, సీబీఐ, ఇన్కంటాక్స్, అదానీ, అంబానీ ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా పరివార్ లో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , వాయనాడ్ కుటుంబ సభ్యులున్నారని తెలిపారు. ఇందిరా, రాజీవ్ లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారు..నేను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే నేను తెలంగాణ నుంచి వచ్చా అని తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ.. వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్ లో 65 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపీ అభ్యర్థికి మాత్రమే కాదు%ఔ% దేశానికి కాబోయే ప్రధానికి అన్నారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్

తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కనీసం నియోజకవర్గాల నేతలను సంప్రదించకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడంపై ఆయన కాసింత ఆగ్రహంగా ఉన్నారు. దీనికితోడు ముఖ్యనేతలంతా కారు దిగిపోవడంతో ఇక ఆ పార్టీ పనైపోయిందని భావించారు. చివరకు రాజీనామా ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించారు.బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. ఉద్యమ కారుడు ఈటెల రాజేందర్‌కు కమలం పార్టీ టికెట్ ఇచ్చిందని, ఆయనను గెలిపించేందుకు నిర్ణయించు న్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. బేతి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వారంలో మరికొందరు నేతలు కారు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు.

## చెర్నివ్ సిటీపై మిస్సైల్స్ తో విరుచుకుపడుతున్న రష్యా

ఇబ్బంది పడి దాడులకు వెనకడుగు వేస్తుంది. అయితే ఈ నేపథ్యంలో చెక్ రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలా తాము ఉక్రెయిన్ కు ఐదు లక్షల ఫిరంగి షెల్స్ ను పంపించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో భవనాలు, కార్లు, మునిసిపల్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని ఇహోర్ క్లైమెన్కో పేర్కొన్నారు. ఈ దాడిలో ఎక్కువమంది ప్రజలు గాయపడ్డారని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## అందుబాటులోకి భూసార పరీక్ష కేంద్రాలు

తగ్గించవచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం, రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో 9 ప్రాంతీయ భూసార పరీక్ష కేంద్రం ఒకటి.. మొబైల్ భూసార పరీక్షా కేంద్రం ఒకటి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ మార్కెట్ లలో 14 భూసార పరీక్షా కేంద్రాలున్నాయి.. యాసంగి సీజన్ అయిపో వస్తున్నందున్నా.. వచ్చే వానాకాలంలోపు మట్టి నమూనాలు సేకరించి ఆయా పరీక్షా కేంద్రాల సామర్థ్యం అనుసరించి, రైతులకు మట్టి పరీక్ష చేసి ఫలితాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసే విధంగా ప్రణాళిక చేసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు. అదే విధంగా కొత్త సాంకేతికతతో ఈ మధ్యకాలంలో ప్రవేశ పెట్టిన మిని సాయిల్ టెస్టింగ్ కిట్ లను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో కోపరేటివ్ సొసైటీల, ప్రవేట్ సంస్థల భాగస్వామ్యంతో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసి అవకాశాలను పరిశీలించవల్సిందిగా తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని మహిళా నాయకుల సన్నాహక సమావేశం ఇల్లందులో జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలన్నారు. బీజేపీ పార్టీ 400 సీట్లు అంటూ మ్యాజిక్ చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ రెండుసార్లు మోసం చేసి మూడోసారి మోసం చేసేందుకు ముందుకు వస్తున్నాడని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మోడీ తెలంగాణకు ఒక ప్రభుత్వ రంగ సంస్థను తీసుకురాలేదన్నారు. ఆంధ్రాలో విశాఖ తెలంగాణలో బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుంది అంటూ మాజీ సీఎం కేసీఆర్ అనడం ఆయన మూర?త్వానికి నిదర్శనం అని తెలిపారు. కేసీఆర్ మానసిక రోగిగా ఆ మాటలు అంటున్నాడు ఆ మాటలు అనడం సిగ్గుచేటన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో లోపాయకారి ఒప్పందంతో పనిచేస్తున్నాయన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించినరెండు సంవత్సరాల్లోనే కుంగిపోయిన కేసీఆర్ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో మంచి మోయలేని భారాన్ని మోపారన్నారు. వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2020-21 సంవత్సరము వరకు వినియోగంలో ఉన్న 25 భూసార పరీక్ష కేంద్రాలను తిరిగి రైతులకు అందుబాటులోకి తెచ్చేటందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశించారు. మనిషి ఆరోగ్యాన్ని తెలుసుకోవడంలో రక్త పరీక్ష ఎలా ఉపయోగపడుతుందో నేల పోషకవిలువలు ఆరోగ్యము గురించి తెలుసుకోవడానికి "మట్టి నమూనా పరీక్ష " అలా ఉపయోగపడ్తుందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ భూసార పరీక్ష కేంద్రాలన్నీ మూత పడే స్థితికి వచ్చాయని, వాటిని వెంటనే పునరుద్దరింప చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సివుందని మంత్రి సూచించారు.

# దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయాలు


### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..
### వచ్చే వర్షాకాల పంటలకు 500 రూపాయల బొనస్
### మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్18 (ప్రజా మంటలు): కరీంనగర్ జిల్లా జిల్లాలోని అలుగునూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పార్లమెంట్ సన్నాహక ఎన్నికల సమావేశంలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న 316 బూత్ లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ తీసుకురావాలని తెలిపారు. బండి సంజయ్ గెలిచిన అప్పటి నుంచి ఒక్క మండలానికి, గ్రామానికి వెళ్ళలేదు.. ప్రజల ఇబ్బందులు తెలుసుకోలేదు అని ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో అన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. వచ్చే వర్షాకాల పంటలకు 500 రూపాయల బొనస్ తో ధాన్యం కొనుగోలు చేసి తీరుతామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఫ్రీ జర్నీ చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ తెలిపారు.దేవుడి పేరుతో బండి సంజయ్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని పొన్నం ప్రభాకర్ చెప్పారు. సీట్లు ఓట్ల కోసం తల్లిని కూడా బండి సంజయ్ అవమానించాడు.. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రసాదం స్కీమ్ ను వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలకి బండి సంజయ్ ఒక్క రూపాయి తీసుకు రాలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ డకౌట్ అయిపోయింది.. కాంగ్రెస్ పార్టీ పోటీ పడేది బీజేపీ పార్టీతోనే అన్నారు. అవినీతి డబ్బును ప్రధాని మోడీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వచ్చిన చెందాలుగా తీసుకుంటే తప్పేంటి అని అనడం నాకు అయితే సిగ్గుగా అనిపిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

## తెలంగాణకు సాగర్ నీటి విడుదల
### - కేఆర్ఎంబీ ఉత్తర్వులు

హైదరాబాద్, ఏప్రిల్18 (ప్రజా మంటలు): వేసవిలో తాగునీటి అవసరాల కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 12న జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బోర్డు ఉత్తర్వులు ఇచ్చింది.నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగర్‌లో 500 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. 500 అడుగుల వరకు సాగర్‌లో 14.195 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంది. అందులో ఏపీకి 5.5 టీఎంసీలు కేటాయించారు. మిగిలిన నీరు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగానికి తెలంగాణకు అనుమతిచ్చారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా తాగునీటి అవసరాల కోసమే నీటిని వినియోగించుకోవాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.



# నామినేషన్లు షురూ









బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా).. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

# ఆన్‌లైన్‌లోనూ నామినేషన్

- బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి లెక్కలు చూపాలి
- తాజాగా రెండు ఫోటోలను ఫారమ్‌కు జతచేయాలి
- ఎన్నికల అధికారి వికాస్ రాజు కీలక సూచనలు



**హైదరాబాద్** (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో కూడా అందించొచ్చని సీఈసీ వికాస్ రాజ్ చెప్పారు . నామినేషన్ పత్రాల్లో తప్పనిసరిగా తాజా ఫోటోలు పెట్టాలని తెలిపారు. లేదంటే నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్ లు జాగ్రత్తగా నింపాలని తెలిపారు. ఫా-ఏ, ఫాం-బీపై ఒరిజినల్ సంతకాలు ఉండాలని చెప్పారు. నామినేషన్ పేపర్లు దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్ కు ఎంటరైతే బయటకు వెళ్ళడానికి వీలు లేదన్నారు వికాస్ రాజ్. నామినేషన్ పత్రాలు, అఫిడవిట్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయమని ఆర్వోలను ఆదేశించామని తెలిపారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చెయ్యాలని చెప్పారు. నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి ముందు రోజు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల ఖర్చు అకౌంట్ లో చూపించాలని.. గతంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్ ఉపయోగించవద్దని తెలిపారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు గడువుంది. ఏప్రిల్ 26 న నామినేషన్ల పరిశీలన, 29 వరకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చింది ఈసీ. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. 19, 23,24వ తేదీల్లో మంచి ముహూర్తం ఉండటంతో ఆ రోజుల్లో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే ఛాన్స్ కనిపిస్తున్నాయి. 21వ తేదీన మంచి రోజు ఉన్నా.. ఆదివారం కావడంతో నామినేషన్లకు ఛాన్స్ లేకుండా పోయింది. ఓవరాల్ గా ఈనెల 19వ తేదీన ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు తీసుకున్నారు అధికారులు. ఒక్కో అభ్యర్థి 2 సెట్లు, 3 సెట్లు వేశారు.లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నిక నామినేషన్లపై ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మీడియాకు పలు కీలక విషయాలను వెల్లడించారు. గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం అయ్యాయని.. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని సూచించారు.ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు రూ.25 వేలు చెల్లిచాలన్నారు. షెడ్యూల్డ్ తరగతుల వారికి ఫీజులో 15శాతం తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి రీసెంట్ ఫోటోలు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చేయాలని ఆదేశించారు. గురువారం 48 నామినేషన్లు రాగా... 42 మంది అభ్యర్థులు దాఖలు చేశారని తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. 19 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఒక నోడల్ అధికారి ఈసీఐ నియమించిందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఎంపీ స్థానాల పరిధిల్లోని 51 అసెంబ్లీ స్థానాల్లో భారీగా నగదు ఖర్చు అయినట్లుగా గుర్తించామని అన్నారు. ఎన్నికల సిబ్బంది పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా ఉంచిందని చెప్పారు. ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర 444 ప్లయింగ్ స్క్వాడ్, 160 కేంద్ర సంస్థల బలగాలు.. ఇప్పటికే 60 కంపెనీల బలగాలు తెలంగాణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 16మంది నోడల్ అధికారులు ఉన్నారని...2లక్షల 94వేల మంది పోలింగ్ స్టాప్ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తమకు పలువురు అభ్యర్థులపై 2వేల ఫిర్యాదులు వచ్చాయని.. ఎంసీసీ వైయిలైజెషన్‌లో 4వేల ఈఎఫ్ఐ లు నమోదయ్యాయని చెప్పారు. సమ్మర్ కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. మెడికల్ టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలంగాణలో మొత్తం 3కోట్ల 31లక్షల ఓటర్లు ఉండగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎంపీ ఎన్నికలకు మహిళా ఓట్లు మరింత పెరిగాయని వివరించారు. 18 నుంచి19 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు దాదాపు 10 లక్షల మంది ఉన్నారని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు.

# 104 సీట్లున్న బీఆర్ఎస్‌ను పడగొట్టేందుకు ప్రయత్నం చేసిన బిజేపి?

## 64 సీట్లున్న కాంగ్రెస్ ను బీజేపీ బతకనిస్తుందా..?: కేసీఆర్..

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :
104 మంది ఎమ్మెల్యే లున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ యత్నించిందని, 64 మందే ఎమ్మెల్యే లున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీని బతక నిస్తుందా..? అని కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ లో పార్లమెంట్ అభ్యర్థులకు బి ఫామ్ లు ఇస్తూ, కెసిఆర్ బిజేపి, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన నేతలు బాధ పడుతున్నారని అన్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్తే, ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడని, 20 మంది ఎమ్మెల్యే లను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడని, ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు.

కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని, ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందర గోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుందని, బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుందని, నాయకులంతా ఐక్యంగా కృషిచేసి, అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.



కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్ కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం చేయాలి..**
రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో లక్ష పోస్టు కార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిల దీయాలి.. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు.

**22 నుంచి రోడ్డు షో లు..**
బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షో లు నిర్వహిస్తా మన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజక వర్గం పరిధి లోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్ షో లు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్ షో లు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షో లు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించ నున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు..



## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నడూ ధర్మపురి నియోజక వర్గ రైతాంగానికి పట్టించుకోలేదు - మంత్రి శ్రీధర్ బాబు

ధర్మపురి ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :
మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నడూ ధర్మపురి నియోజక వర్గ రైతాంగానికి గురించి ఆలోచించలేదని ,ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు తలపున గోదావరి ఉన్న మన నీళ్ళు మనకు రాకుండా సిద్దిపేటకు గజ్వేల్ కి నీళ్ళు తీసుకెళ్ళిన మంత్రి హెూదాలో కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదని, కాళేశ్వరం లింక్ 2 పేరుతో పేద రైతులకు సంబందించిన భూములను బలవంతంగా పోలీసులను పెట్టీ లాక్కున్న కొప్పుల ఈశ్వర్ పట్టించుకోలేదని, రైతుల గురించి ఎన్నడూ పట్టించుకోని కొప్పుల ఈశ్వర్ ఇప్పుడు రైతుల గురించి దొంగ దీక్షలు చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన 5 న్యాయలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ గారిని బారి మెజారిటీతో గెలిపించాలని మంత్రి దుద్దీళ్ల శ్రీధర్ బాబు కోరారు. ధర్మపురి నియోజకవర్గంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం రోజున నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణ రావు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు , పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ పాల్గొన్నారు. సమావేశానికి ముందు పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వంశీ ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు మేమందరం కలిసి కట్టుగా పనిచేస్తామని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్‌లో సిఏం సభ స్థల పరిశీలన

కరీంనగర్ ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :
వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ జరిగే స్థలాన్ని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మండల మాజీ అధ్యక్షులు మదన్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భగత్ గారు మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయండి..

### సీఎం రేవంత్ కి చెన్నూరు రైతులు లేఖ

హైదరాబాద్, ( ప్రజామంటలు) : హామీల అమలు కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుంచి రైతులు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. చెన్నూర్ నియోజకవర్గం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. వినూత్న కార్యక్రమానికి రైతులు శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు., చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామం మొదలుకొని రైతులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయక పోవడంతో రైతులు ఆవేదన చెందారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్ రెడ్డికి పంపారు. రైతులకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేసి తీరాలని కోరారు. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను అమలు చేసి తీరాలని లేఖలో రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ రూ.500, రైతు భరోసా రూ.10 వేలకి బదులు రూ.15వేలు ఇవ్వాలి. రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12వేలు చెల్లించాలి. రైతు రుణమాఫీ రూ.2 లక్షలు మాఫీ చేయాలి. వీటితోపాటు రైతు బీమా, వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా రూ.25వేలు చెల్లించాలి. అని లేఖలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## వారసత్వ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

### - చారిత్రక మెట్లబావి వద్ద వరల్డ్ హెరిటేజ్ డే సెలబ్రేషన్స్..
### - పాల్గొన్న శైలజ రామయ్యర్, సుధారెడ్డి

సికింద్రాబాద్, ఏప్రిల్ 18 ( ప్రజామంటలు) :
మన పూర్వీకుల నుంచి భద్రంగా ఉన్న వారసత్వ సంపదను కాపాడటం మన అందరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సుధారెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ పి.సుధారెడ్డి లు అన్నారు. వరల్డ్ హెరిటేజ్ డే ను పురస్కరించుకొని గురువారం రాత్రి బన్సీలాల్ పేట లోని చారిత్రక మెట్లబావి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా మరుగున పడిన విలువైన వారసత్వ సంపదను కాపాడుకోవడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పురాతన చరిత్రకు ఆనవాళ్ళుగా నిలుస్తున్న వారసత్వ సంపదను మనం మన భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే హైదరాబాద్ లోని సాలార్జంగ్ మ్యూజియం ను అభివృద్ధి చేయడానికి తమ ఫౌండేషన్ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. ఈసందర్భంగా మెట్లబావి వెలుగుల మధ్య నిర్వహించిన కూచిపూడి నృత్యం, హెరిటేజ్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రదర్శించిన నాటిక అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## భద్రాచలంలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

భద్రాచలం,ఏప్రిల్18 (ప్రజా మంటలు) :
భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవమిరోజు జగదాభిరాముని కల్యాణం, ఆ మర్నాడు దశమిరోజున శ్రీరామ పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీ. ఆలయ ప్రాంగణంలోని మిథిలా మండపంలో శ్రీరామ పట్టాభిషేకానికి సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేశారు. పట్టాభిషేక మహెూత్సవం శ్రీరామునికి మాత్రమే జరిపిస్తారు. ఆ తర్వాత ఆయన మూల విరాట్ కు ప్రత్యాక పూజలు నిర్వహిస్తారు. శ్రీరాముడు అరణ్యవాసం నుంచి తిరిగిరాగానే, కైకేయి పుత్రుడైన భరతుడు, రాముడిని సమీపించి తండ్రిమాట నిలబెట్టడంకోసం తృణప్రాయంగా రాజ్యాన్ని విడిచి, నాకు అప్పగించి ఎలా వెళ్లావో.. అలా ఆ రాజ్యాన్ని మళ్లీ నీ పాదాల చెంత పెట్టేస్తున్నాను అన్నాడు. ఆ మాటలకు శ్రీరాముడు సంతోషించి, తిరిగి రాజ్యాన్ని స్వీకరించడానికి అంగీకరిస్తాడు.

14 ఏళ్ల అరణ్యవాసం పూర్తయి అయోధ్యా నగరానికి వచ్చిన తర్వాత తండ్రి దశరథుడు శ్రీరామునికి పట్టాభిషేకం జరిపించాలని నిర్ణయించాడు. చైత్రశుద్ధ దశమి, పుష్యమి నక్షత్రంలో శ్రీరామునికి అంగరంగ వైభవంగా పట్టాభిషేకం జరిపించాడు.దశరథుని మూడవ భార్య కైకేయిని వివాహం చేసుకునేముందు ఆమెకు పుట్టే సంతానానికి పట్టాభిషేకం చేయాలని ఆమె తండ్రి కైకేయరాజు కోరగా దశరథుడు అంగీకరిస్తాడు. కానీ చివరికి పెద్ద భార్య కౌసల్య పుత్రుడైన శ్రీరామునికే పట్టాభిషేకం జరిపిస్తాడు. శ్రీరామ మహా పట్టాభిషేక మహెూత్సవ వేడుకతో భద్రాచలం పులకించింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్ఠించిన రాములవారు భక్తకోటికి నేనున్నానంటూ



అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే.. జైశ్రీరామ్ నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగింది. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను వైదిక పెద్దలు భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. మహా పట్టాభిషేక మహెూత్సవానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్. దక్షిణ అయోధ్య భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మిథిలా మండపానికి చేరుకుని మహాపట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ సీతారాముల సేవలో తరించడం తన అదృష్టమన్న గవర్నర్.. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడం, సుఖసంతోషాలతో ఉండేలా చూడటమే రామరాజ్య స్థాపన ఉద్దేశమని చెప్పారు.



## ఎమ్మెల్యే కడియం పై తప్పుగా మాట్లాడితే ఖబడ్దార్

వేలేర్ ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :
వేలేర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శీహరి గురించి తప్పుడు వాక్యలు చేస్తే సహించేది లేదని, ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు అధికారం లేకపోయేసరికి మతిbమించి మాట్లాడుతున్నారా అని బి ఆర్ ఎస్ నాయకులను కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఎమ్మెల్యే కడియంను విమర్శించే స్థాయి మీకు లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని, వేలేరు మండల అభివృద్ధి విషయంలో బహిరంగ చర్చకు సిద్దమా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మంచివ్యక్తి అయితే సొంతcగామం అయిన సోడాషపల్లిలో తాను %ూతీఖజూశీంవ% చేసిన సర్పంచ్ ఎందుకు గెలవలేదు సోడాషపల్లి cపజలు ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని విమర్శిస్తే సహించేది లేదని, వేలేరు గ్రామ శాఖ అధ్యక్షుడు కారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.



## సోమలింగడి తెలివి

తడుకుపేట సోమలింగడు చంద్రగిరి రాజుగారి దగ్గర ఆస్థాన విదూషకుడుగా ఉంటూ తన హాస్యంతో అందరినీ ఆనందపరచడమే కాకుండా కొన్ని సమస్యలు ఎదురయినప్పుడు సమయస్ఫూర్తితో పరిష్కరించేవాడు.

సొంత ఊరికి వెళ్ళడానికి రాజుగారి దగ్గర అనుమతి తీసుకొని చంద్రగిరినుండి తడుకుపేటకు గుర్రపు బండి ఎక్కి నడుపుకొంటూ బయలుదేరాడు .

దారిలో ఒక గ్రామంలో గుంపుగా కూర్చొని బాధపడటం గమనించి బండి నిలిపి విచారించాడు.

"అయ్యా మా ఊరి వీరయ్య తన కూతురి పెండ్లి కోసం ప్రక్కఊరిలో అతని దగ్గర అప్పు తీసుకొని తిరిగి వస్తున్నప్పుడు ఒక రాక్షసుడు అడ్డుకున్నాడు. ఎంతగానో బ్రతిమాలాడాక ఆ సొమ్ములు ఇక్కడ ఇచ్చి రావడానికి అనుమతించాడు ,ఆలస్యం చేస్తే గ్రామంలోకి ప్రవేశించి అందరినీ చంపుతాను అంటూ బెదిరించాడు. ఇప్పుడు వీరయ్య వెళ్తుంటే అందరూ బాధపడుతున్నారు."అన్నాడు ఒక వ్యక్తి .

"మీ వీరయ్యతో పాటు నేనూ వెళ్తాను. ఆ రాక్షసుడి భారీనుండి వీరయ్యను కాపాడి ఇంటికి తీసుకొనివస్తాను." అన్నాడు సోమలింగడు.

అతనిమాటల మీద నమ్మకం లేకున్నా వేరే దారిలేక అంగీకరించారు .

సోమలింగడు గుర్రపు బండిలో వీరయ్య ఎక్కగానే బయలుదేరాడు

ఆకలితో ఆవురావురుమంటూ అరుస్తూ వీరయ్య కోసం ఆ రాక్షసుడు ఎదురుచూస్తున్నాడు.

సోమలింగడు రాక్షసుడి వైపు చూస్తూ " రాక్షసా ,ఈ మానవుడిని నీవు పూర్తిగా తినలేవు .ఇంకా కాస్త సమయం గడిచిందంటే బాగా ఆకలి పెరుగుతుంది అప్పుడు ఈ మనిషిని పూర్తిగా తినవచ్చు "

"అంతవరకు ఆకలితో ఎలా ఉండగలను "





### కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ ట్రయిల్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.

mantalukathalu@gmail.com





'నా దగ్గర ఒక వింత వస్తువు వుంది అది చూస్తూ వున్నావంటే సమయం పోవడమే తెలీదు "

"ఆ వస్తువు చూస్తున్న సమయాన మీరు పారిపోవాలని చూస్తున్నావా "కోపంగా అన్నాడు

"వీరయ్య ఆడిన మాటతప్పనివాడని నీకే తెలుసు. వెళ్లాలంటే నీతో చెప్పి వెళ్తాడు. చెట్టుపైన గ్రద్దలన్నీ నీవు తినగా మిగిలిన వాటిని తినడానికి చూస్తోంది .నిన్ను మోసం చేసినా వాటిని మోసం చేయలేనుగా . మోసం చేస్తే నీవు గ్రామానికే వస్తావన్న భయం మాలో వుంది "అన్నాడు

రాక్షసుడు సరే నంటూ అంగీకరించగానే ఆ వింత వస్తువు రాక్షసుడికి ఇచ్చాడు

కొంత సమయం గడిచాక సోమలింగడు వీరయ్య వైపు చూస్తూ సైగ చేసాడు "రాక్షసా మీకు ఆకలిలేనట్లు వుంది. నేను వెళ్తాను. "అన్నాడు

వీరయ్య మాటలు రాక్షసుడు చెవిలో వేసుకొనలేదు.

"మౌనం అంగీకారం అనుకొంటున్నాను. నేను వెళ్తున్నాను "అని బిగ్గరగా చెప్పి వెనక్కు తిరిగాడు .

గుర్రపుబండిలో వీరయ్యను గ్రామంలో దించగానే అందరూ సోమలింగడని నమస్కరించారు.

"అయ్యా. ఈ సమస్య ఎలా పరిష్కారించారు."అడిగాడు గ్రామపెద్ద

మా రాజుగారికి విదేశీ రాజు సెల్ ఫోన్ తెచ్చి ఇచ్చాడు .రాజుగారు సెల్ ఫోన్ వలన తన పాలనలో వెనుకపడ్డాడని తెలుసుకొని నాకిచ్చారు . ఆ సెల్ ఫోన్ వీడియో గేమ్స్ వలన రాక్షసుడినుండి నుండి వీరయ్యను కాపాడ గలిగాను "

"ఆ రాక్షసుడు కోపంతో మన గ్రామానికి వస్తాడా "భయంతో అడిగాడు గ్రామస్థుడు

"ఆ రాక్షసుడు నందు నిజాయితీ వుంది .చెట్టుపైన వున్న పక్షులు వీరయ్య వెళ్ళొస్తానని చెప్పడం చూసింది. ఆ సంగతి తప్పకుండా రాక్షసుడికి చెప్తుంది ,సెల్ ఫోన్ వీడియో గేమ్స్ వలన తన ఆకలిని , మెదడును మొద్దుబారేలా చేసిందన్న కోపంతో ఈ పాటికి సెల్ ఫోన్ పగల గొట్టివుంటాడు. భవిష్యత్తులో రాక్షసుడి సమస్య అంటూ వచ్చిందంటే నాకు చెప్పండి. రాజుగారితో చెప్పి బంధించే ఏర్పాటు చేస్తాను "అన్నాడు

"అయ్యా మీ తడుకుపేట గ్రామస్థులు సెల్ ఫోన్ చూడలేదు ,పాపం మాకోసం "

"మా తడుకుపేట బాలురు బాగుండాలనే సంతోషముతో ఆ రాక్షసుడికి ఇచ్చాను "


చిరునవ్వుతో అంటూ బయలుదేరాడు సోమలింగడు.

సోమలింగడి తెలివిని ఆ గ్రామస్థులు మెచ్చుకొన్నారు.

– ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి, 09787446026

# వివేకంతో ఓటేసే సమయమిది!

దేశంలో శుక్రవారం తొలిదశ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగబోతున్నది. మరో ఐదేళ్ల పాటు మనమంతా ఎవరి పాలనలో ఉండాలో..ఎవరైతే ప్రజలకు, దేశానికి అవసరమో గుర్తించి ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ఓటును అమ్ముకోవడమా లేక నమ్ముకోవడమా అన్నది భారతీయులు గుర్తించాలి. ఉన్నంతలో ఎవరు మంచో ..ఎవరు చెడో బేరీజు వేయాలి. ఆయా రాంగాలను తీసుకుని చర్చ చేయాలి. లేదా తెలిసిన వారితో చర్చించాలి. ఏడుదశల్లో జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల రంగు,రుచి ప్రజలకు తెలుసు. ప్రాంతీయ పార్టీలతో పాటు, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పాలన కూడా చూశాం. ఇందులో ఎవరు ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారో అన్నది చూడాలి. ఎందుకంటే గత పదేళ్ల మోడీ పాలనను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అలాగే అంతకుముందు పదేళ్ల యూపిఎ పాలనను కూడా బేరీజు వేసుకో వాలి. మోడీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందే తప్ప తగ్గలేదు. నిరుద్యోగం రూపుమాపే చర్యలు తీసుకోలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేసేంతగా సమస్యలు ఏర్పడ్డాయి. విపక్షాలను కూడా ప్రజలు నమ్మడం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తు న్నారా.. అంటే అదీలేదు. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే రాష్ట్రాల్లో ఇష్టం వచ్చినట్లుగా పాలన చేస్తూ...అప్పుల ఊబిలోకి నెడుతూ.. డబ్బుల పందేరాన్ని సంక్షేమం, అభివృద్ధిగా చూపస్తున్న పాలకులు తీరును గుర్తించాలి. దేశంలో వివిధ సమస్యలపై ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసి పోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం ద్వారా పాలకుల దుర్నీతిని ఎండగట్టాలి. ఇప్పుడు ఓటుకాలం కనుక మనం ఆలోచించి ఓటేయాల్సి ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి చూస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ముందునుంచీ ఉద్యమిస్తున్నా ఫలితం కానరావడం లేదు. ప్రజలు ఈ సమస్యలపై ఎవరికి వారు అంచనా వేసుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు, దేశం పదిలంగా ఉంటుందో ఆలోచన చేయాలి. గతంలో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో



తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫల మయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమిం చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వచ్చిన ఆఫలితం దక్కలేదు. ఈ సమస్యలన్నీ పోటీ చేస్తున్న అభ్యర్థుల ముందుంచాలి. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని, మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శలు పెరిగాయి. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నా యని ఆందోళన చెందుతున్నారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడు తున్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నా యని మండి పడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజ లందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి ఆందో ళనకరంగా ఉంది. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బ ణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధర లను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్య లో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరు గుతోంది. ఈక్రమంలో ప్రజలు ఈ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. ఎవరు గెలిస్తే మాకేంటన్న ధోరణి నుంచి బయటపడాలి. ఆలోచన చేయాలి. వివేకంతో ఓటేయాలి.

# బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

## ఏప్రిల్ 19... గిడుగు వెంకట సీతాపతి వర్ధంతి

రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494





బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడి గా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి. 1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారథి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకుల ుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకు డిగా నియమితులయ్యారు. చరిత్ర – రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది.సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి ''భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాలయాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చారు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమాలలో నటించారు.ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

## మండిపడుతున్న ప్రజలు,ప్రతిపక్షాలు

## బిజెపి లక్ష్యంగా పోరాటంలో ముందున్న పార్టీలు

# కేంద్ర నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (ప్రజామంటలు):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు ప్రజలను బతకలేకుండా చేస్తున్నాయి. దీంతో ప్రజల్లో ఆయా ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేక స్పష్టంగా కనిపిస్తోది. ఈ క్రమంలో దేశ రాజకీయాల్లో ఇప్పుడు బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఈ ఎన్నికల్లో కసలివచ్చే పార్టీలతో ఇండియా కూటమి పోటీ చేస్తోంది. తాజాగా వ్యవసాయ విధానంపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. సమాఖ్య స్ఫూర్తికి బిజెపి విఘాతం కలిగిస్తుందని విపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. సాగునీటి విధానాల్లో కేంద్రంలోని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఉమ్మడి ఎపి నేతలు మండిపడుతున్నారు. 2,21,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నా.. 1,80,000 మెగావాట్లను మాత్రమే దేశం వినియోగిం చుకుంటోందని, సగం దేశం చీకట్లో మగ్గుతోందని ఆరోపిస్తున్నారు.. మిగులు విద్యుత్‌ను కూడా వినియోగిం చుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నామని అంటున్నారు. దేశంలో 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని, కానీ, సాగునీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదని మండిపడుతున్నారు. జాతీయ ప్రత్యామ్నాయం కోసం ఇదే సరైన సమయమని దేశంలోని అనేక పార్టీలు యోచిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఇందుకు వ్యూహం పన్నుతోంది. విద్యుత్ మీటర్ల బిగింపును ఇప్పటికే వ్యతిరేకి స్తున్నారు. టిఆర్ఎస్..దీనిపై ఘాటుగానే కేంద్రాన్ని తూర్పారబట్టింది. ఎపిలో మాత్రం విద్యుత్ మీటర్ల బిగింపును ప్రభుత్వమే ముందుకు తీసుకుని వెళుతోంది. వ్యవసాయం రాష్ట్రాల సబ్జెక్టు అయినా వాటిని సంప్రదించకుండా ఆర్డినెన్స్‌లు తేవడం సమాఖ్య వ్యవస్థకు విఘాతం అని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. రైతులను కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చేలా కేంద్రం కుట్రలుచేస్తోందని మండిపడుతున్నారు. రైతులకు ఇప్పుడు దక్కుతున్న కనీస మద్దతు ధర దక్కదు. ఆహార భద్రతకు ముప్పు తెస్తాయి. వ్యవసాయ రంగానికి, రైతులకు, ప్రజలకు నష్టం చేసే విధానాల వెనుక కార్పొరేట్ల ఆశ్రితపక్షపాతం కనిపిస్తోందని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నా కేంద్రం మెడలు వంచలేక పోతున్నాయి. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న వైసిపి...కేంద్రంలో బిజెపితో అంటకాగేందుకు, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టేందుకు వెనుకాడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు అధ్యక్ష పాలనకు బిజెపి పావులు కదుపుతోందన్న వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం జాతీయ పార్టీలే పోటీ చేసే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలకే ప్రాంతీయ పార్టీలు పరిమితం కావాల్సి ఉంటుంది. జాతీయ పార్టీలుగా పాలన చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యాయని ఇతర పార్టీలు పదేపదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వంపై అందరికీ వ్యతిరేకత ఉన్నా గంట కట్టేదెవరన్న పద్ధతిలో రాజకీయాలు నడుస్తున్నాయి.






ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో

# హెూరాహెూరీగా ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి ఏప్రిల్ 18 (ప్రజామంటలు):



గొల్లపెల్లి మండలం కేంద్రంలో శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు హెూరాహెూరీగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 24 ఎడ్ల బండ్లు పోటీల్లో పాల్గొనగా ఆధ్యంతం తీవ్ర ఉత్కంఠభరితంగా సాగిన ఎడ్లబండ పోటీలను తిలకించేందుకు మండలం నలుమూలల నుంచే కాక చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు .ప్రథమ విజేతగా నిలిచేందుకు ఎడ్లబండ్లు నువ్వా- నేనా అన్న రీతిలో పోరాడాయి అత్యంత తీవ్ర ఉత్కంఠ సాగిన ఎడ్లబండ్ల పోటీల్లో ప్రథమ బహుమతి క్యాతం జలేందర్ జగదేవ్ పేట విజేతగా నిలిచిన దాతకు నల్లా తిరుపతి రెడ్డి- రజిని పావు తుల బంగారం అందజేశారు. ద్వితీయ బహుమతి సాయి చందు జగిత్యాల్ 100 గ్రాముల వెండిని సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి- లక్ష్మీ ప్రసన్న తృతీయ బహుమతి తిరుమలాపూర్ (పిడి) షేక్ భాషామియాకు 60 గ్రాముల వెండి కస్తూరి సత్యం, శ్రీలత, విజేతలకు దాతల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం ఆలయ కమిటీ తరఫున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనంతల భూమయ్య, అర్చకులు తిరనహరి సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ దీక్ష పరులు, గొల్లపెల్లి గ్రామ కుల సంఘాల సభ్యులు యువకులు రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం

ధర్మపురి ఏప్రిల్ 18 (ప్రజామంటలు):


ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శేషప్ప కళావేదికపై సంగనభట్ల నరేందర్ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం గురువారం రెండో రోజుకు చేరుకుంది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. హనుమాన్ నామస్మరణతో వేదిక మారుమోగింది. కార్యక్రమ అనంతరం మంగళహారతి మంత్రపుష్పం భగవన్నా మ స్మరణ నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం, జగిత్యాల హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం తోపాటు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.



## బి ఫాం లు అందుకున్న బాజిరెడ్డి, కొప్పుల

హైదరాబాద్ ఎప్రిల్ 18 (ప్రజా మంటలు) :

హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో పార్లమెంట్ అభ్యర్థులకు బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బి.ఆర్.ఆ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు బీఫామ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్, నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాజీ మంత్రులు మాజీ శాసనసభ్యులు ప్రస్తుత శాసనసభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్ గా హైమద్ అలి నియామకం

కరీంనగర్ ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :

కరీంనగర్ నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అయిన మహమ్మద్ హైమద్ అలీ ని నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ గారు నేడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీలోఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కార్యకర్తగా కొనసాగుతూ మైనారిటీల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం పలు సందర్భంలో వారి సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలలో క్రియాశీలక బాధ్యత వహించడం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా కొనసాగిన హైమద్ అలీని ఈ బాధ్యత అప్పగించడం జరిగిందని డిసిసి అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.





## తెలంగాణలో మొదలైన నామినేషన్లు ధాఖ్యలు చేసిన బిజెపి అభ్యర్థులు

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :

తెలంగాణలో తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. బిజేపి అభ్యర్థులు మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ, నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానం పూడి సైదిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశాలు ప్రారంభం


కరీంనగర్ ఏప్రిల్ 18 (ప్రజా మంటలు) :



మానకొండూరు నియోజకవర్గంలోని అలుగునూరు లోని ఉన్నతి కన్వెన్షన్ లో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, వెలిచాల రాజేందర్, ఇతర ముఖ్య కాంగ్రెస్ నేతలు, నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మానకొండూరు లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కృషి చేసిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి సహకారం తో కవ్వం పల్లి గారు 30 వేల మెజారిటీ తో గెలిపించారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఈ నియోజకవర్గంలో 316 బూత్ లలో మెజారిటీ రావాలని సూచించారు.

## గాంధీలో గుర్తు తెలియని వ్యక్తి డెడ్ బాడీ

సికింద్రాబాద్ ఏప్రిల్ 18 ( ప్రజామంటలు):



గాంధీ ఆస్పత్రిలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీ వెలుగు చూసింది. చిలకలగూడ ఎస్ఐ పి. కిషోర్ కథనం ప్రకారం.... గాంధీ ఎమర్జెన్సీ వార్డు ఎదుట గల వెయిటింగ్ హాల్ లో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి (60) డెడ్ బాడీ ని చూసిన గాంధీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. సదరు వ్యక్తి వివరాలు లభించకపోవడంతో డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించి, భద్రపరిచారు. ఫోటోలోని వ్యక్తిని గుర్తుపట్టిన వారు 040- 27853597 కు ఫోన్ చేసి చెప్పాలని ఎస్ఐ సూచించారు. చనిపోయిన వ్యక్తి యాచకుడిగా భావిస్తున్నారు.

## ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్న ప్రవేట్ పాఠశాలలు పట్టించుకోని మండల, జిల్లా విద్యాధికారులు

**గట్టు సాయిరాం (సామాజిక కార్యకర్త)**

జమ్మికుంట ఏప్రిల్ 18 (ప్రజామంటలు):



జమ్మికుంట మండలంలోని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం తమకు ఇష్టం వచ్చినట్లు నాయకుల అండ ఉందని చెప్పుకుంటూ చెలరేగిపోతున్నారు ఒక పక్క 2023 2024 ఫలితాలు వెలువడక ముందే ఐఐటి మరియు సిబిఎస్ఈ ఓరియెంటెడ్ అని అడ్మిషన్ల దందాను ప్రారంభించారు మన దేశంలో విద్య, వైద్యం ఈ రెండింటితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అయిన కూడా అనేకమైనటువంటి వేల రూపాయలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. మన కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు సిబిఎస్ఈ పరిమిషన్ ఉన్న పాఠశాలలు 27 అందులో మన జమ్మికుంట పాఠశాలలల్లో శ్రీ కాకతీయ పాఠశాల ఒకటి .తప్ప ఇంకా ఏ పాఠశాలలకు కూడా సిబిఎస్ఈ పర్మిషన్ రాలేదు. స్టేట్ స్కూల్స్ వాళ్ళు సిబిఎస్ఈ పేరుతో అడ్మిషన్లు చేసుకుంటే వారి యొక్క సిబిఎస్ఈ పరిమిషన్ లెటర్ ఇవ్వమని అడగండి అని ఆయన అన్నారు . చెమటోడ్చి కష్టపడి అని చేసి రేపటి భవిష్యత్తులో మా పిల్లలు మాల కష్టపడకూడదని ఉదేశ్యంతో ఒక మంచి స్థానం లో ఉండాలని చదువులు చదవిపిస్తుంటే ఎన్నో కలలుగన్న తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరగా తీసుకొని పరిమిషన్ లేకున్నా కూడా సిబిఎస్ఈ పేరు తగిలించుకుని దోచుకతింటున్న యజమాన్యాలపై వెంటనే జమ్మికుంట విద్యాధికారి మరియు జిల్లా విద్యాధికారి మరియు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని ఆ ఉద్యమాలలో ఎలాంటి సంఘటనలు జరిగిన అది ప్రభుత్వ వైఫల్యమే అని కూడా తెలియజేస్తున్నాం.

# పీ.ఆర్. సి.కమిషన్ తో టి.పి.సి.ఎ. చర్చలు

## తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
వేతన సవరణ కమిషనర్ శివశంకర్ ఆహ్వానం లేఖ నెంబర్ .04/పి.ఆర్.సి.1/2023-6 తేదీ.1-04-2024 ద్వారా ఆహ్వానించిన మేరకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బి.ఆర్.కె.భవన్ లో కలిసి వేతన సవరణ లో ఆమోదించవలసిన అంశాలపై చర్చలు జరిపినట్లు ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. చర్చించిన అంశాలను పెన్షనర్ల సమాచారం కోసం ఆయన వివరించారు.ఫిట్మెంట్ 40 శాతం తగ్గకుండా ఇవ్వాలని, పెండింగులో ఉన్న 3 డి.ఏ. లను విడుదల చేయాలని, గ్రాట్యుటీ 16 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని, అడిషనల్ ఖ్వాంటము పెన్షన్ 65 ఏళ్ల వారికి 15 శాతం ఆదనముగా చెల్లించాలని,ఇట్టి పెన్షన్ 65 ఏళ్ళు నిండిన మొదటి తేదీనే చెల్లించాలని,అంత్యక్రియలకు రూ.50 వేలు మంజూరు చేయాలని, ఈ కుబేర్ పథకం రద్దు చేయాలని, వేములవాడ, భద్రాచలం, యాదాద్రి దేవాదాయ పెన్షనర్లకు, గ్రంధాలయ, వాటర్ వర్క్స్, మార్కెట్ కమిటీల, సహకార సంస్థలు, సింగరేణి కాలరీస్ పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షనర్స్ మాదిరిగా నగదు రహిత ఆరోగ్య కార్డులను ఇవ్వాలని, ఒక శాతం కంట్రిబ్యూషన్ తో పరిమితి లేకుండా అన్ని కార్పోరేట్, ప్రభుత్వ నిమ్స్ తదితర ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, వైద్య అలెవెన్సులు రూ.2000 ప్రతి నెలా చెల్లింపునకు, తదితర ప్రయోజన డిమాండ్స్ ఆమోదించాలని వేతన సవరణ కమిషనర్ కు వివరించినట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి నవనీత రావు, రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, రాష్ట్ర, జిల్లా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జూనియర్ లైన్మెన్ నుండి ఫోర్ మెన్ కేడర్ వరకు రెండు రోజుల శిక్షణ తరగతులు





జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
సిఎం డి, టిఎస్ఎన్పి డి సి ఎల్, ఆదేశాల ప్రకారం ఈ రోజు నుండి 18-04-2024 నుండి 06-05-2024 వరకు టి ఎస్ ఎన్ పి డి ఎల్, జగిత్యాల జిల్లా పరిధి లోని ఆపరేషన్ మరియు మైంటెనెన్సు విద్యుత్ సిబ్బంది అందరికి, జూనియర్ లైన్మెన్ నుండి ఫోర్ మెన్ క్యాడర్ వరకు, సిబ్బంది అంతర్గత సమర్ధత అభివృద్ధి కోసం శిక్షణ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్ సరఫరా కొరకు మరియు విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం బ్యాచ్ ల వారీగా 2 రోజుల చొప్పున మాస్టర్ ట్రైనర్స్ మరియు డి ఈ టెక్నికల్ ఆధ్వర్యంలో, డిప్లొమా ఇంజనీర్స్ భవనం, జగిత్యాల మీటింగ్ హాల్ లో శిక్షణ తరగతులు ఆరంభించినారు. ఈ సమావేశంలో ఎస్ ఈ, జి. సత్యనారాయణ మాట్లాడుతూ వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి సమస్య లను వెంటనే పరిష్క రించాలని , విద్యుత్ సిబ్బంది విధులు మరియు బాధ్యతలు తెలియ చేసి, అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అలాగే విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పనులు చేయాలని, అలాగే వినియోగదారులు కూడా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తల గురించి అవగాహనా కల్పించాలని, ఇనుప వస్తువులకు ఎర్తింగ్ చేసుకొని కరెంట్ షాక్ రాకుండా నిరోధించవచ్చని ,విద్యుత్ చాలా ప్రమాదకరం, కావున అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని తెలిపారు. 33 కేవి, 11కే వి లైన్ ల నిర్వహణ తరుచుగా చేస్తూ కరెంట్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలనీ,100% బిల్లులు వసూలు చేయాలనీ, విద్యుత్ బిల్లులు ఆన్లైన్లో చెల్లించేలా అవగాహన కల్పించాలని, కరెంట్ బిల్లులు సమయానికి కొట్టి ఇవ్వాలని, రైతులకు బోర్ మోటార్ కనెక్షన్లకు కావలిసిన ట్రాన్స్ ఫార్మర్లు, పోల్ లు వెంటనే అందచేయాలనీ, రైతులు మోటార్లకు కెపాసిటర్ లు ఏర్పాటు చేయించాలని, కాలి పోయిన, పాడైన మీటర్లను వెంటనే మార్చి సరి అయినా బిల్లులు అందచేయాలనీ, చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ లను వెంటనే మార్చి పంటలు ఏండి పోకుండా కాపాడాలని, , ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోకుండా లైన్లు తరచుగా పరిశీలించాలని, సూచనలు చేశారు. స్టాఫ్ స్థానికముగా హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని, వినియోగదారులకు సేవలందిస్తూ సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ సమావేశమునకు తిరుపతయ్య, ఎస్ ఏ ఓ, కే. గంగారాం, డి ఈ / టెక్నికల్, రాజిరెడ్డి, డిఈ, జగిత్యాల, తిరుపతి, డిఈ, మెట్టుపల్లి , రవీందర్, డిఈ/ ఎంఆర్ టి, లక్ష్మణ్ ఏ.ఓ, నగేష్ కుమార్, వెంకటేశ్వర్లు, జవహర్ నాయక్, హరీష్, ఈఎల్ పి రాజు, ఏడిఈ లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరుగుదలకు కృషిచేయాలి

### జిల్లా విద్యాశాఖాధికారి, జగన్మోహన్ రెడ్డి

జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
వచ్చే విద్యా సంవత్సరం 2024-25 లో విద్యార్థుల నమోదు, పెరుగుదల కోసం జెడ్ పి హెచ్ ఎస్ వెల్గొండ ,మరియు ఎం పి పి ఎస్ వెల్గొండ పాఠశాల వారు ముద్రించిన గోడ పత్రిక మరియు చేతి పత్రిక లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల నమోదుకు ప్రధానో పాధ్యాయులందరు ప్రత్యేకంగా కృషి చేయాలనీ, ఈ దిశగా ముందడుగు వేసిన జెడ్ పి హెచ్ ఎస్ వెల్గొండ మరియు ఎంపీపీ ఎస్ వెల్గొండ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను జిల్లావిద్యాశాఖధికారి అభినందనందించారు. ఉపాధ్యాయులందరు సమిష్టిగా కృషి చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తే మన ప్రభుత్వ పాఠశాలలో నమోదు గణనీయంగా పెరుగుతుందని, అలాంటి వారికి జిల్లా విద్యాశాఖ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియూ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్నాథరెడ్డి, ఆనంద రావు లు, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు దశరథ రెడ్డి మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గైడియల్ ఒలంపియాడ్ పరీక్షలో జ్యోతి విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
పట్టణంలోని జ్యోతి హైస్కూల్ మరియు ఐఐటి అకాడమీ చెందిన విద్యార్థులు గత నెల నిర్వహించిన గైడియల్ ఒలింపియాడ్ పరీక్షలో పి. అనిరుద్ 6వ తరగతి గైడియల్ సైన్స్ ఒలింపియాడ్ లో స్టేట్ 9 వ ర్యాంక్, సుబియ ఆఫ్రా 7వ తరగతి గైడియల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో డిస్ట్రిక్ట్ 1వ ర్యాంక్, సిహెచ్ కీర్తన 7 వ తరగతి గైడియల్ మాథ్స్ ఒలింపియాడ్ లో డిస్ట్రిక్ట్ 4వ ర్యాంకులు సాధించారు. వీరిని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికారావు, రజితరావు, అజితారావు, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






## గాంధీ ఆసుపత్రిలో వడదెబ్బపై అవేర్నెస్ ర్యాలి

సికింద్రాబాద్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
ప్రస్తుత ఎండకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స అంశాలపై అవగాహన కల్పిస్తూ గాంధీ ఆసుపత్రిలో గురువారం కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వడదెబ్బ పై పలు జాగ్రత్తలు, ట్రీట్మెంట్కు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు మాట్లాడుతూ.... ప్రస్తుతం టెంపరేచర్లు అధికంగా నమోదు అవుతున్నందున ప్రతి ఒక్కరు బయటకు వెళ్ళేటప్పుడు టోపీ ధరించాలని, వాటర్ బాటిల్ వెంట పెట్టుకోవాలన్నారు. బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు కలిగిన వృద్దులు ఎండలో ఒంటరిగా వెళ్ళకూడదని, గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ అధికారి డి. వెంకట రామ నరసయ్య, ఆర్ఎంవో డా. జయకృష్ణ, పీజీ వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాచీన రంగస్థల కళలకు పునర్వైభవం తేవాలి

## గాగిరెడ్డిపల్లెలో బ్రహ్మం గారి చరిత్ర - ప్రశంసా పత్రాలు అందించిన జిల్లా కళాకారుల కమిటీ అధ్యక్షుడు వంగ సుధాకర్

చిగురుమామిడి ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
చిగురుమామిడి మండలం గాగిరెడ్డి పల్లెలో గత రెండు రోజులుగా గ్రామ కళాకారులచే ప్రదర్శింపబడుతున్న కాలజ్ఞాన తత్వవేత్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సంపూర్ణ జీవిత చరిత్ర మండలం రోజులు నిష్ఠతో నేర్చుకొని ప్రదర్శించిన ఈ బ్రహ్మంగారి చరిత్రకు విశేష స్పందన లభించింది కళాకారులు కళాభిమానులు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కళాకారుల కమిటీ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికీ ప్రశంస పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సన్నీల్లా వెంకటేష్, అందే స్వామి కళాకారులు మొగిలి, కొమురయ్య, బాలయ్య, చంద్రారెడ్డి, మధుసూదన్, రాజయ్య, మల్లికార్జున్ రెడ్డి, రమేష్, చంద్రయ్య, కుమారస్వామి, తిరుపతి, మల్లయ్య, అంజయ్య, శ్రీనివాస్, శంకర్, పోచయ్య, కిష్టయ్య, సంపత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## సామాన్యునికి విద్య, వైద్యం అందించడంలో జీవన్ అన్న ముందు మున్సిపల్ చైర్ పర్సన్, అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
పట్టణంలోని 20వ వార్డులో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రచారం నిర్వహించారు. పట్టణ ప్రజలకు విద్య వైద్యం కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ కళాశాలలో జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో జేఎన్టీయూ కళాశాల ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేయించిన ఏకైక వ్యక్తి జీవన్ రెడ్డి అన్న అన్నారు. వైద్యం కోసం పాత బస్టాండ్ లో గల ఆసుపత్రిని ఆధునీకరించిన ఘనత జీవనన్నదే అన్నారు. రవాణా సౌకర్యం కోసం బైపాస్ రోడ్డు నిర్మించిన అన్న జనాభా ప్రాతిపదికన యావరోడును ను 60 ఫీట్లకు పెంచిన ఘనత జీవనన్నదే అన్నారు. ఈ కార్యక్రమంలో 20, 21, 37 వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## దాహం తీర్చుకోవడానికి వెళ్ళి బావిలో పడి బాలిక మృతి

వీణవంక ఏప్రిల్ 18 (ప్రజామంటలు):
వీణవంక మండలం గంగారాం లో ఒంగోలు కు చెందిన బాతుల కాపరి ఆయనకు ఇద్దరు కుమార్తెలు. పేద్ద కుమార్తె వివాహం జరిగింది. చిన్న కుమార్తె పద్మ బతుకు తెరువు కోసం గంగారాం గ్రామానికి చెరుకోని అక్కడ ఆయన బాతులు కాచుకొని జీవనం సాగిస్తున్న 14 సంవత్సరాల బాలిక పద్మ ఆకలేసి అన్నం తిన్నాక దాహం తీర్చుకోవడానికి పక్కనే ఉన్న బావి వద్దకు నీరు తాగాడానికి వెళ్లి కాలు జారి బావి లో పడిపోయి చనిపోయింది.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మేడిపెల్లి ఏప్రిల్ 18 ( ప్రజామంటలు):
నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. గురువారం రోజున బీమారం, మేడిపల్లి మండలాల్లోని భీమారం, లింగంపేట, మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%. రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జిలను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపై కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రంలోని వారికి ఓఆర్ఎస్ పాకెట్స్ లను పంపిణీ చేశారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

## మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 18 (ప్రజా మంటలు):**
మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్‌పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. భనుడి భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. . పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగి పోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు. నగరంలో మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాలను కునే జనం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్లు ధరిస్తున్నారు. అయినా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎండ తీవ్రత ధాటికి ప్రజలు చల్లటి పానీయాల కోసం పరుగులు తీస్తున్నారు. చెరుకు, నిమ్మకాయ, బత్తాయి, కొబ్బరి బొండాలు, ఇతరత్రా పండ్ల రసాలు అధికంగా సేవిస్తున్నారు. వడగాలులు వీస్తుండడంతో డయేరియా, డీహైడ్రేషన్ లాంటి రోగాల బారిన పడే అవకాశముందని వైద్యులు హెచ్చరి స్తున్నారు. ఎక్కువసేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగనుంది.

# తెలంగాణలో రాజకీయ వేడి

## పరస్పర విమర్శలతో ఎదురుదాడి

**హైదరాబాద్,ఏప్రిల్ 18 (ప్రజా మంటలు):**
తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.కొత్తగా రాజకీయ పార్టీలు బలప్రదర్శనలతో ఎండాకాంలో వేడెక్కిస్తున్నాయి. ఎన్నికల కాలం కావడంతో ఓట్ల కోసం నేతలు ప్రజలను చేరుకుంటున్నారు. తమ పార్టీ విధానాలు చెబుతున్నారు. బిజెపి మోడీ ప్రధాని కావాలని కోరుకుంటోంది. కాంగ్రెస్ రాహుల్ ప్రధాని అవుతాడని అంటోంది. ఇరు పార్టీలు ఎవరికి వారు తమ పార్టీల ప్రత్యేకతను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరుల ప్రచారం, .కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రచారాలు కలసి రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. ఇంతకాలం బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగాకాంగ్రెస్ దూసుకుని వచ్చి అధికారం చేజిక్కించు కుంది. దీంతో ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక మరింత వేడి రాజుకుంది. అనూహ్యంగా ఒక్కసారిగా దూసుకుని రావడంతో రాజకీయాలు మారుతున్నాయి. ఆయన తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది అంచనా వేయాల్సి ఉంది. వీరి పోరుబాటులో రాజకీయ రణాలు తప్పప్రజల ఆకాంక్షలు మాత్రం తీరడంలేదు. ఇంతకాలం అధికార బిఆర్ఎస్‌కు తిరుగు లేకుండా పోయింది. దీనికితోడు



బిజెపి కేవలం విమర్శలకే పరిమితం కావడం మినహా ప్రజలపై పెద్దగా ప్రభావశీలంగా పనిచేయలేక పోయింది. వారు ఎంతగా ప్రయత్నించినా కేంద్ర నిర్ణయాలతో ప్రజలు వ్యతిరేకతను చూపుతున్నారు. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నం తప్ప దేశంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జరగుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం కావడంతో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. దీంతో కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య మార్పులు కనిపించ బోతున్నాయి. యువకుడైన రేవంతం పట్ల యూత్ అట్రాక్ట్ అవుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపులు కూడా సద్దుమణిగాయి. గతంలో లాగా గోచీ గుంజే ప్రయత్నాలు ఆదిలోనే అడ్డుకట్ట వేస్తున్నారు. ఎందుకంటే మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం కనిపిస్తూ ఉంది. యూత్‌లో మంచి పాలోయింగ్ ఉండడం, మాస్ లీడర్‌గా పేరుండడం, మంచి వక్త కావడం ఆయనకు కలసి వచ్చే అవకాశంగా మారింది. అంతే గాకుండా కాంగ్రెస్‌ను వీడిని వారు సైతం వెనక్కి వచ్చేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అసంతృప్తులు కూడా ఇప్పుడు రేవంత్‌ను అనుసరించడం తప్ప చేసేదేమీ లేదు. అలాగే వైఎస్ అభిమానులు కూడా రేవంత్ వెంటే ఉండడానికి ఇష్ట పడతారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు ఇప్పుడు రేవంత్‌కు జై కొడుతున్నారు. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం కాంగ్రెస్ పక్షంలో ఉన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని కోదండరామ్ అంటున్నారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ రాజకీయ వ్యూహాలన్నీ ఎదరుతిరిగాయి. అధికారం కోల్పోవడంతో ఎదుటి పక్షాలను దునుమాడే లక్ష్యంతో బిఆర్ఎస్ గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించింది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగుల వేసేలా పార్టీ శ్రేణులను కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా నిలవడం వంటి నిర్ణయాలు కూడా రాజకీయంగా కలసివచ్చేవే. అయితే కెసిఆర్ ఇప్పుడు తాజా రాజకీయల నేపథ్యంలో మరోమారు చురుకుగా వ్యవహరించడం అవసరమని గుర్తించారు. తద్వారా జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం.

## కబీర్ సింగ్‌లో నటించి తప్పచేశా :ఆదిల్

### ఆ రోల్ ఇచ్చి తప్ప చేశానన్న దర్శకుడు



'కబీర్‌సింగ్'లో కాలేజీ డీన్ పాత్ర పోషించిన బాలీవుడ్ సీనియర్ నటుడు అదిల్ హుస్సేన్‌పై దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన్ని తన చిత్రంలోకి తీసుకున్నందుకు బాధగా ఉందన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దాదాపు ఐదేళ్ల క్రితం విడుదలైన సినిమాలో నటించిన నటుడిపై సందీప్ ఎందుకు ఇప్పుడు ఆగ్రహం వ్యక్తంచేశారంటే.. అదిల్ హుస్సేన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. 'కబీర్ సింగ్'ను ఉద్దేశించి షాకింగ్ కామెంట్స్ చేశారు. 'ఇప్పటివరకూ నా సినీ కెరీర్‌లో 'ఎందుకు నటించానా?' అని ఫీలైన చిత్రం ఒక్కటే. అదే 'కబీర్ సింగ్'. అందులో కాలేజీ డీన్‌గా వర్క్ చేశా. ఎన్నిసార్లు నో చెప్పినా.. ఒకేఒక్క రోజు షూట్‌కు రమ్మని అడిగారు. పెద్ద మొత్తంలో పారితోషికం ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారు. దాంతో వెళ్లి చెప్పిన సీన్ యాక్ట్ చేసి వచ్చేశా. ఆ సీన్ మంచిగా అనిపించింది. సినిమా కూడా అలాగే ఉంటుందని భావించా. విడుదలయ్యాక ఆ సినిమా చూసి.. 'ఇలాంటి చిత్రంలో ఎందుకు నటించానా? అని ఇబ్బందికరంగా ఫీలయ్యా. స్నేహితుడితో కలిసి సినిమా చూడ్డానికి వెళ్లిన నేను మధ్యలోనే బయటకు వచ్చేశా. ఆ సినిమా చూడమని నా భార్యకు కూడా చెప్పలేదు. ఒకవేళ ఆమె కనుక చూసి ఉంటే నన్ను తిట్టేది అని చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలు సందీప్ దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు గొప్పగా భావించి నటించిన 30 చిత్రాలతో రాని గుర్తింపు.. ఎందుకు నటించానా? అని ఫీలవుతున్న ఈ ఒక్క బ్లాక్‌బస్టర్‌తో మీ సొంతమైంది. నటనపై అభిరుచి కంటే దురాశ ఎక్కువగా ఉన్న మిమ్మల్ని నా సినిమాలోకి తీసుకున్నందుకు ఇప్పుడు బాధ పడుతున్నా. ఇకపై మీరంత సిగ్గుపడకుండా ఉండేలా నేను చేస్తా. ఆ సినిమాలో మీ స్థానాన్ని ఏఐ సాయంతో ఫిల్ చేస్తా' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్




తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్దార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. నభానటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీని తర్వాత 'కార్తికేయ3'లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.




## విడుదలకు ముందే పుష్పది రూల్-2 రికార్డులు

'పుష్ప–2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురుచూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్టే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే.. అస్సలు ఆశ్చర్య పోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నట్లుగా రీసెంట్‌గానే మేకర్స్ ప్రకటించారు.

## రాజాసాబ్ చిత్రీకరణలో ఆలస్యం




అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే.
అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్ కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా
బ్జడెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు. సంజయ్ దత్ కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక విమానం అతని కోసమని తీసుకున్నారని, దీనివల్ల కూడా ఈ సినిమా బ్జడెట్ ఎక్కువయిందని పరిశ్రమలో ఊహాగానాలు నడుస్తున్నాయి. దర్శకుడు మారుతి కూడా సంజయ్ దత్ ఎప్పుడు చిత్రీకరణకు వస్తారా అని ఎదురుచూడటంతోటే సరిపోతోందని అనుకుంటున్నారు. ఇలా అయితే ఈ సినిమా చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో కూడా నిర్వాహకులు అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ లు కథానాయకులుగా నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ మొదటిసారిగా ఒక హర్రర్ సినిమాలో నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా నేపథ్యం హర్రర్ కామెడీ అని అంటున్నారు.

## అభినవ్ గోమఠం..మై డియర్ దొంగ

ఈ నగరానికి ఏమైంది ఫేమ్ అభినవ్ గోమటం హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ మై డియర్ దొంగ సర్వజ్ఞ కుమార్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఆహా ఓటీటీలో రిలీజ్ కాబోతోంది.రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ గా రాబోతున్న మై డియర్ దొంగలో అభినవ్ గోమటంకి జోడీగా శాలిని కొండెపూడి హీరోయిన్‌గా నటించింది.ఈ మూవీ రేపటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.ఇంట్లోకి వచ్చిన దొంగ దొంగతనం చేస్తూ ఓ అమ్మాయికి దొరికితే వాడి కష్టాలు చెప్పి ఆ అమ్మాయికి ఫ్రెండ్?గా ఎలా మారాడు? ఆ తర్వాత ఏం జరిగింది అనేది సరికొత్త కాన్సెప్ట్?తో..ఫన్నీగా ఉండబోతున్నట్టు చూపించారు.మై డియర్ దొంగ సినిమా మొత్తం అభినవ్ కామెడితో కడుపుబ్బా నవ్వించబోతున్నాడని ట్రైలర్ ను చూస్తే అర్థమవుతోంది.అమ్మ బాబోయ్..దొంగోడు!మీ నవ్వులు దోచేందుకు 'ట్రైలర్' తో వచ్చాడు అనే ట్యాగ్‌తో రిలీజ్ చేసిన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది
ఇప్పటివరకు ప్రేక్షకులు అడవి దొంగ విన్నారు.టక్కరి దొంగ విన్నారు.జేబు దొంగ విన్నారు.కానీ మై డియర్ దొంగ ఎవరో తెలియాలంటే..రేపు ఆహా ఓటీటీలో రిలీజ్ అవుతోన్న..మై డియర్ దొంగ సినిమా చూడాల్సిందే అంటూ ట్యాగ్ ఇచ్చారు. దీంతో ప్రేక్షకులు అభినవ్ గోమటం చేసే సరదా సన్నివేశాలు ఎలా ఉండబోతు న్నాయో అని ఆసక్తిగా ఉన్నారు.అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ సినిమాను మహేశ్వర్ రెడ్డి నిర్మించాడు.అజయ్ అరసాడా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రాన్ని..డైరెక్ట్‌గా ఆహా ఒరిజినల్ మై డియర్ దొంగను రూపొందించినట్లు సమాచారం.

## ఆది చిత్రం.. కృష్ణ ఫ్రమ్ బృందావనం

టాలీవుడ్ యువకథానాయకుడు ఆది సాయికుమార్ కొత్త చిత్రం మొదలుపెట్టాడు. తనకు చుట్టాలబ్బాయి వంటి మంచి హిట్ సినిమాను అందించిన దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మరో సినిమా చేయబోతున్నాడు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. దిగంగనా సూర్యవంశీ కథనాయికగా నటిస్తుంది. లక్ష్మి ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీదా తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది ఈ ప్రాజెక్ట్. ఇక ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, విలక్షణ నటుడు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. మురళీధర్ గౌడ్, 30 ఇయర్స్ పృధ్వీ, రఘు బాబు, అవినాష్, రచ్చ రవి, అశ్విని, శ్రీ దేవి, అలేఖ్య, స్నేహ, పద్మ, గిరిధర్, గోవర్ధన్, మాస్టర్ రిత్విక్, వెంకట్ నారాయణ, గురు రాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా.. రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇక ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నాడు.

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

## రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు



**సిద్దిపేట, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
జిల్లాలో అవసరమైన ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయనున్నారు. అయితే ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులు అవసరం ఏటా కనిపిస్తూనే ఉంది. ఇప్పటికే కోతలు మొదలు కాగా ఈ నెలాఖరు, మే నెలలో కేంద్రాల్లోకి ధాన్యం అధికంగా వస్తుంది. అప్పటివరకు గన్నీ బ్యాగులు సరిపడా లేకుంటే ధాన్యం లిఫ్టింగ్‌కు కష్టాలు తప్పేలా లేవు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి పాత గన్నీ బ్యాగులను సేకరించనున్నారు. ఇవి ఇప్పటికే ఒకసారి ఉపయోగించినవి కావడంతో అందులో దెబ్బతిన్నవి ఉంటాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కొన్నాళ్లుగా నెలకొన్న అయోమయం నుంచి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా వడ్ల కొనుగోలుపై దృష్టి సారించడంతో గన్నీ బ్యాగులకొరత నెలకొన్నది. జిల్లాలో నాట్లు ఆలస్యంగా వేయడంతో కొనుగోలు కేంద్రాలకు పది రోజుల తర్వాత నుంచే ధాన్యం పెద్దఎత్తున రావడం ప్రారంభమవుతుంది. ప్రభుత్వం ఆగమేఘాల మీద ధాన్యం కొనుగోలు చేయాలని చూస్తున్నా ధాన్యం అధికంగా వస్తే లారీలోకి ఏవిధంగా లోడింగ్ చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేస్తే ఏ కేంద్రాలకు సరిపోయేలా లేవు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం అని అధికారులు అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపడతామన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లు

**జగిత్యాల, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
జిల్లాలో మరో పక్షం రోజుల తర్వాత కోతలు ప్రారంభం అయి, కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. ఈ క్రమంలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం సేకరణలో గతంలో ఎదురైన సమస్యలు దృష్టిలో ఉంచుకొని సవాళ్లను అధిగమించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరా శాఖాధికారి పేర్కొన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా రా రైస్ మిల్లులు, రైస్ మిల్లుల నుంచి సైతం గన్నీ బ్యాగులను సేకరించాలని భావిస్తున్నారు. దీంతో సమస్యలను చాలా వరకు అధిగ మిస్తామని అధికారులు ధీమాతో ఉన్నారు. ఎటువంటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేసుకు నేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పాటు ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు ఏఈ వోల ను వ్యవసాయ అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

# పర్పుల్ క్యాప్‌లో దూసుకొస్తోన్న స్పిన్ సంచలనం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌కు పర్పుల్ క్యాప్ లభిస్తుంది. ఇప్పటివరకు 16 సీజన్లలో, అనేక మంది ప్రముఖ బౌలర్లు ఈ టోపీని గెలుచుకున్నారు. ఇందులో భారతీయ, విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున మహ్మద్ షమీ అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు భువనేశ్వర్ కుమార్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, ఆర్పీ సింగ్, ప్రజ్ఞాన్ ఓజా, సోహైల్ తన్వీర్, డ్వేన్ బ్రేవో, లసిత్ మలింగ, మోర్నీ మోర్కెల్, ఆండ్రూ టై, ఇమ్రాన్ తాహిర్, కగిసో రబడ, యుజ్వేంద్ర చాహల్, హర్షల్ పటేల్ పర్పుల్ చాప్‌ను గెలుచుకున్నారు. యుజ్వేంద్ర చాహల్ పంజాబ్ కింగ్స్‌పై అద్భుతమైన ఆటను ప్రదర్శించాడు. ప్రస్తుతం ఈ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కంటే ముందున్నాడు. ఇక మరో బౌలర్ గురించి మాట్లాడితే అది జస్ప్రీత్ బుమ్రా. జస్ప్రీత్ బుమ్రా కూడా పర్పుల్ క్యాప్ రేసులో ఉన్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్ ప్రస్తుతం జాబితాలో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

1) యుజ్వేంద్ర చాహల్ (రాజస్థాన్ రాయల్స్): మ్యాచ్‌లు %-% 7, వికెట్లు %-% 12, ఎకానమీ రేట్ %-% 8.34, 4 వికెట్ల హాల్ %-% 0, ఉత్తమ ప్రదర్శన %- 3/11

%2) జస్ప్రీత్ బుమ్రా (ముంబయి ఇండియన్స్): మ్యాచ్‌లు %-% 6, వికెట్లు %-% 10, ఎకానమీ రేట్ %-% 6.08, 4 వికెట్ల హాల్ %-% 1, ఉత్తమ ప్రదర్శన %- 5/21%3) ఖలీల్ అహ్మద్ (ఢిల్లీ క్యాపిటల్స్): మ్యాచ్‌లు %-% 7, వికెట్లు %-% 10, ఎకానమీ రేట్ %-% 8.17, 4 వికెట్ల హాల్ %-% 0, ఉత్తమ ప్రదర్శన %- 21/2

%4) ముస్తాఫిజుర్ రెహమాన్ (చెన్నై సూపర్ కింగ్స్): మ్యాచ్‌లు %-% 5, వికెట్లు %-% 10, ఎకానమీ రేట్ %-% 9.15, 4 వికెట్ల హాల్ %-% 1, ఉత్తమ ప్రదర్శన %- 4/29

%5) పాట్ కమిన్స్ (సన్‌రైజర్స్ హైదరాబాద్): మ్యాచ్‌లు %-% 6, వికెట్లు %-% 9, ఎకానమీ రేట్ %-% 7.87, 4 వికెట్ల హాల్ %-% 0, ఉత్తమ ప్రదర్శన %- 3/43

%ప్రతి సంవత్సరం ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ రాగానే అందరి చూపు ఆ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ అందుకుంటున్న ఆటగాళ్లపైనే ఉంటుంది. ఈ ఆటగాళ్ళు తరచుగా %o%20 ప్రపంచ కప్ వంటి భవిష్యత్ టోర్నమెంట్లలో వారి జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఐపీఎల్‌లో ఆటగాళ్లు మెరుగ్గా రాణిస్తే వచ్చే సీజన్‌లో కూడా లాభాలు పొందుతారు.

2023 సీజన్‌లో, గుజరాత్ టైటాన్స్‌కు చెందిన మహ్మద్ షమీ 17 మ్యాచ్‌లలో 28 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ గెలుచుకున్నాడు. అతని తర్వాత, అతని సహచరుడు మోహిత్ శర్మ 14 మ్యాచ్‌ల్లో 27 వికెట్లు తీశాడు. మూడో స్థానంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన గుజరాత్ రషీద్ ఖాన్ 17 మ్యాచ్‌ల్లో 27 వికెట్లు పడగొట్టగా, అతని వెనుక ముంబై ఇండియన్స్‌కు చెందిన పియూష్ చావ్లా 16 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు పడగొట్టాడు. రాజస్థాన్ ఆటగాడు చాహల్ 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లతో టాప్ 5లో చోటు దక్కించుకున్నాడు.

## నా బెస్ట్ ఐపీఎల్ థీమ్ సాంగ్ అదే: రోహిత్



ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తన ఐపీఎల్ మాజీ జట్టు డెక్కన్ ఛార్జర్స్‌పై ప్రేమను చాటుకున్నాడు. ఐపీఎల్‌లో తాను ఇప్పటివరకు విన్న థీమ్ సాంగ్‌లలో డెక్కన్ ఛార్జర్స్‌దే బెస్ట్ అని హిట్‌మ్యాన్ తెలిపాడు. క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్‌లో రోహిత్ ఈ విషయాన్ని తెలిపాడు. ఈ పోడ్‌కాస్ట్‌లో రోహిత్ సహా మాజీ క్రికెటర్లు మైఖేల్ వాన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లు సహా మరికొందరు పాల్గొన్నారు. 'క్లబ్ ప్రైరీ ఫైర్' అనే యూట్యూబ్ ఛానెల్ ఈ పోడ్‌కాస్ట్‌ను హోస్ట్ చేసింది. డెక్కన్ ఛార్జర్స్ థీమ్ సాంగ్‌ను ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్లే చేయగా.. రోహిత్ శర్మ ఎంజాయ్ చేశాడు. అనంతరం రోహిత్ మాట్లాడుతూ%ౌ% 'అప్పటి టీమ్ సాంగ్స్ బెస్ట్‌గా ఉండేవి. ప్రస్తుతం అలాంటి టీమ్ సాంగ్స్ లేవు. నేను ఇప్పటివరకు విన్న థీమ్ సాంగ్‌లలో డెక్కన్ ఛార్జర్స్‌దే బెస్ట్' అని అన్నాడు. డెక్కన్ ఛార్జర్స్ థీమ్ సాంగే ఇప్పటివరకు బెస్ట్ థీమ్ సాంగ్ అని ఆ జట్టు మాజీ కెప్టెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. ఐపీఎల్ ఆరంభంలో డెక్కన్ ఛార్జర్స్ తరపున గిల్‌క్రిస్ట్, రోహిత్ ఆడిన విషయం తెలిసిందే. 2009లో డెక్కన్ ఛార్జర్స్ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. ఆడమ్ గిల్‌క్రిస్ట్ కెప్టెన్ కాగా.. రోహిత్ శర్మ వైస్ కెప్టెన్. 2008లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన ఛార్జర్స్.. తర్వాతి సీజన్లో టైటిల్ గెలిచి అందరికీ షాక్ ఇచ్చింది. అప్పటి జట్టులో గిల్‌క్రిస్ట్, రోహిత్ సహా ఆండ్రూ సైమండ్స్, ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్ వంటి దిగ్గజాలు ఉన్నారు. అయితే ఐపీఎల్ నిబంధనలు ఉల్లంఘించిందంటూ 2012లో ఛార్జర్స్ ఫ్రాంఛైజీని ఐపీఎల్ రద్దు చేసింది. అనంతరం హైదరాబాద్ జట్టు హక్కులను సన్ టీవీ నెట్‌వర్క్ దక్కించుకుని.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌గా 2013లో లీగ్‌లో అడుగుపెట్టింది.

## నేను ఎవరినీ కలవలేదు.. అవన్నీ అవాస్తవాలే

టీ20 ప్రపంచకప్ 2024 కోసం భారత జట్టును బీసీసీఐ ఎంపిక చేసిందని ఓ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో కెప్టెన్ రోహిత్ శర్మ భేటీ అయ్యాడని, భారత జట్టు ఎంపికపై ఓ అభిప్రాయానికి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మొత్తంగా 20 మందిని ఎంపిక చేశారని.. ఇందులో 15 మంది ప్లేయర్స్, ఐదుగురు స్టాండ్‌బై ఆటగాళ్లు ఉన్నారనే న్యూస్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ వార్తలపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. తాను ఇప్పటివరకు టీ20 ప్రపంచకప్‌కి సంబంధించి ఎవరినీ కలవలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అన్ని అవాస్తవాలే అని అన్నాడు. భారత జట్టు ఎంపిక గురించి తాము అధికారిక ప్రకటన చేస్తామని, అప్పటివరకు వచ్చే వార్తలను ఎవరూ నమ్మొద్దని రోహిత్ విజ్ఞప్తి చేశాడు. తాజాగా మాజీలు మైఖేల్ వాన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లు కలిసి క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పలు విషయాలపై స్పందించాడు. రోహిత్ మాట్లాడుతూ%ౌ% 'టీ20 ప్రపంచకప్‌కి సంబంధించి నేను ఇప్పటివరకు ఎవరినీ కలవలేదు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ దుబాయ్‌లో గోల్ఫ్ ఆడుతున్నాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ బెంగళూరులో తన పిల్లలతో ఎంజాయ్ చేస్తున్నాడు. బహుశా రాహుల్ భాయ్ తన కుమారుడి కోసం ముంబై వచ్చి ఉంటాడు. మేం ముగ్గురం ఇప్పటివరకు కలవలేదు. ఇక జట్టును ఎలా నిర్ణయిస్తాం' అని ప్రశ్నించాడు. 'నేను, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లేదంటే బీసీసీఐ స్వయంగా కెమెరాకు ముందుకు వచ్చి మాట్లాడితేనే అవి నిజాలు. లేదంటే అన్ని ఫేక్. టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టును మేం అధికారికంగా ప్రకటిస్తాం. అప్పటివరకు ఎలాంటి వార్తలను నమ్మొద్దు' అని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. వెస్టిండీస్, అమెరికా వేదికగా జూన్ 2 నుంచి టీ20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. పోట్టి ప్రపంచకప్‌కు జట్టును ఎంపిక చేసేందుకు మే 1 చివరి తేదీ.





## పంత్ కళ్లు చెదిరే క్యాచ్.. మెరుపు స్టంపింగ్స్

గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తన అద్భుతమైన వికెట్ కీపింగ్‌తో అందరి మనసులను గెలుచుకున్నాడు. ఈ మ్యాచ్ లో గుజరాత్ డేంజరస్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ నమ్మశక్యంగాని రీతిలో అందుకున్నాడు పంత్. అలాగే రెండు మెరుపు స్టంపింగ్‌లు కూడా చేశారు. అహ్మదాబాద్‌లోని పిచ్‌పై గుజరాత్ బ్యాటర్లు తడబడ్డారు . అదే సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బాగా ఫీల్డింగ్ చేస్తూ గుజరాత్ కష్టాలను మరింత పెంచింది. ఈ సమయంలో డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను రిషబ్ పంత్ అద్భుతంగా అందుకున్నాడు. ఐదో ఓవర్ లో ఇషాంత్ శర్మ బౌలింగ్‌లో లెగ్ సైడ్ దిశగా డేవిడ్ మిల్లర్ ఆడిన షాట్‌ను పంత్ అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌గా మలిచి అభిమానుల మన్ననలు పొందాడు. ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతుంది. డేవిడ్ మిల్లర్ క్యాచ్ పట్టిన తర్వాత రిషబ్ పంత్ మరో 2 స్టంపింగ్స్ చేశాడు. 9వ ఓవర్లో ట్రిస్టన్ స్టబ్స్ బౌలింగ్‌లో అభినవ్ మనోహర్‌ను రిషబ్ స్టంపౌట్ చేశాడు. అభినవ్ ముందుకు వచ్చి స్టబ్స్ వేసిన బంతిని షాట్ కొట్టేందుకు ప్రయత్నించాడు. అయితే బంతి మిస్ అయ్యింది. మనోహర్ తేరుకునేలోపే వికెట్లను గిరాటేశాడు పంత్. ఆ తర్వాత స్టబ్స్ బౌలింగ్‌లో షారుఖ్ ఖాన్‌కి లెగ్ స్టంప్ వెలుపల ఒక వైడ్ బాల్ వేశాడు. షాట్ ఆడేందుకు షారుఖ్ ప్రయత్నించగా పంత్ స్టంప్ అవుట్ చేశాడు. అప్పటికీ షారుఖ్ కాలు గాలిలోనే ఉంది.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంత్ చాలా కాలంగా మైదానానికి దూరంగా ఉన్నాడు. ఈ టోర్నీ లోనే పునరాగమనం చేశాడు. ఇప్పటికే బ్యాట్ తో అదరగొట్టిన పంత్ ఇప్పుడు తన వికెట్ కీపింగ్ స్కిల్స్ తో ప్రపంచ కప్ లో బెర్తు కన్ఫార్మ్ చేసుకున్నాడని చెప్పుకోవచ్చు.

## చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ ఎదురు దెబ్బ

### సీజన్ మొత్తానికి దూరమైన డెవాన్ కాన్వే



ఐపీఎల్ 2024 సీజన్ లో వరుస విజయాలతో దూసుకెళుతోన్న చెన్నై సూపర్ కింగ్స్ కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. గతేడాది ఆ జట్టు ఛాంపియన్ గా నిలవడంలో కీలక పాత్ర పోషించిన ఓ స్టార్ ప్లేయర్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. సీజన్ ప్రథమార్ధంలో ఆడడని ఈ డ్యాషింగ్ బ్యాటర్ ఇప్పుడు ఏకంగా సీజన్ నుంచి తప్పుకుని చెన్నైకు బిగ్ షాక్ ఇచ్చాడు. డెవాన్ కాన్వే గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో లీగ్‌కు దూరమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ప్రారంభానికి ముందు డెవాన్ కాన్వే బొటన వేలికి గాయం కావడంతో, అతను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. సర్జరీ తర్వాత కొన్ని వారాల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి ఉంటుందని తెలిసింది. దీంతో అతను ఐపీఎల్ 2024 ప్రథమార్ధంలో కూడా ఆడలేకపోయాడు. కనీసం ఐపీఎల్ రెండో అర్ధభాగంలో ఈ కివీస్ బ్యాటర్ జట్టులో కనిపిస్తాడని అభిమానులు ఆశించారు. అయితే ఇప్పుడు కాన్వే సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతని స్థానంలో ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ గ్లీసన్‌ను %జూఖ% నియమించుకుంది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఒక బ్యాటర్ ఐపీఎల్‌కు దూరమైతే అతని స్థానంలో మరో బ్యాటర్ ను జట్టులోకి తీసుకుంటారు. కానీ %జూఖ% ఫ్రాంచైజీ, భిన్నంగా ఆలోచించి బ్యాటర్ కు బదులుగా ఒక బౌలర్‌ను జట్టులోకి తీసుకుంది. %జూఖ% జట్టులో చేరిన రిచర్డ్ గ్లీసన్ ఫాస్ట్ బౌలర్. 2022లో భారత్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. తన అరంగేట్రం మ్యాచ్‌లో గ్లీసన్ కేవలం 4 బంతుల్లోనే భారత ముగ్గురు స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్‌ల వికెట్లు పడగొట్టాడు. రిచర్డ్ గ్లీసన్‌కు ఇది IPL తొలి ఎడిషన్.

## ఎంఎస్ ధోనీని ఒప్పించడం కష్టమే: రోహిత్ శర్మ



టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, వెటరన్ కీపర్ దినేష్ కార్తీక్‌లపై భారత సారథి రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్ 2024లో ఇద్దరు సూపర్ ఫామ్‌లో ఉన్నారని, అద్భుతంగా ఆడుతున్నారని కితాబిచ్చాడు. ధోనీని టీ20 ప్రపంచకప్ 2024 కోసం వెస్టిండీస్‌కు వచ్చేలా ఒప్పించడం కష్టమే అని రోహిత్ పేర్కొన్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం డీకేను ఒప్పించడం మాత్రం సులువే అని హిట్‌మ్యాన్ చెప్పుకొచ్చాడు. నేడు ఐపీఎల్‌లో పంజాబ్‌తో ముంబై తలపడనుంది. ఈ నేపథ్యంలో మాజీలు మైఖేల్ వాన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లతో కలిసి క్లబ్ ప్రైరీ ఫైర్ పాడ్‌కాస్ట్‌లో రోహిత్ పాల్గొన్నాడు. 'నేను ఎంఎస్ ధోనీ, దినేష్ కార్తీక్‌ల ఆటకు ఫిదా అయ్యా. ముఖ్యంగా డీకే ఆట నన్ను ఆకట్టుకుంది. గత రెండు మ్యాచ్‌లలో అతడు బ్యాటింగ్ చేసిన విధానం అద్భుతం. కొన్ని మంచి షాట్స్ ఆడాడు. డీకే పరుగుల దాహంతో ఉన్నాడు. ధోనీ కొట్టిన మూడు సిక్సులు సూపర్ అనే చెప్పాలి. 4 బంతుల్లో 20 పరుగులు చేశాడు. మహీ బ్యాటింగ్ మా జట్టుపై భారీ ప్రభావం చూపింది. మేం ధోనీ కొట్టిన 20 పరుగుల తేడాతోనే ఓడిపోయాం' అని రోహిత్ శర్మ పోడ్‌కాస్ట్‌లో చెప్పాడు. 'ఎంఎస్ ధోనీని టీ20 ప్రపంచకప్ 2024 కోసం వెస్టిండీస్‌కు వచ్చేలా ఒప్పించడం చాలా కష్టమే. ఐపీఎల్ 2024లో ఆడటం వల్ల మహీ భాయ్ అలసిపోతాడు. అంతేకాదు మోకాలి నొప్పితో ఇబ్బంది పడుతున్నాడు. అతడు వెస్టిండీస్‌కు రాకపోవచ్చు. కానీ అమెరికాకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. గోల్ఫ్ ఆడేందుకు యూస్ వస్తాడని నేను అనుకుంటున్నా. ఇక వికెట్ కీపర్ స్థానం కోసం దినేష్ కార్తీక్‌ను ఒప్పించడం మాత్రం చాలా సులభం అని నేను ఊహిస్తున్నా' అని హిట్‌మ్యాన్ అన్నాడు. రోహిత్ మాటలను బట్టి చూస్తే.. డీకేకు టీ20 ప్రపంచకప్‌లో చోటు ఖాయంగానే కనబడుతోంది. మరోవైపు టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో భారత జట్టు మెంటార్‌గా ధోనీ సేవలందించిన సంగతి తెలిసిందే.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com